పసుపులేటి రామారావు

నక్కల విందు

కథానిక

చెరిగిపోని కథలు-
మాయదారి మోసాలు-
అవినీతి నృత్యాలు...
అన్యాయపు దారుణాలు-

స్వార్థపు కుట్రలు..ఇన్నిటినిసృష్టించే ఆ రాత్రికి అయుష్షు మూడున్నర గంటలు నిండింది. అంటే-సుమారు తొమ్మిది గంటలు దాటిందన్నమాట! మొదటాట సినిమా వదిలేశారు. ఆ రాత్రి అందించే నాటు సారాలాంటి ఆనందాన్ని ఇంకా జుర్రుకుందామనే విశాచరులు, ఆ రాత్రిలోని 'చీకటి స్వర్గాల' ను భవిద్దామని దూరదూరాలనుండివచ్చే ఆనందప్రియులతోను ఆ సినిమా హాలు ప్రాంతం సందడిగా ఉంది. సినిమా హాలులోకి ప్రవేశించే స్త్రీల ప్రవేశపు గేటుకు కొంచెం అటు ప్రక్కగా భుజాన ఓ బిడ్డనెత్తుకుని నిలబడ్డదో స్త్రీ. ఆ స్త్రీకి ఓ పది గజాల దూరంలో—ఇప్పుడో, అనకో చచ్చే రోగిష్టిలాంటి-వెలుగుతూ, ఆరిపోతూన్న ఎలక్ట్రీ దీప స్తంభం!

మూసి ఉంచిన గుప్పెట్లోని వస్తువులా ఆమె గుండెలోని ఎర్రగా కాలిఉన్న నిప్పు కణిక లాంటి 'గతం' ఎవరికి తెలుస్తుంది? అసలెవరిక్కావాలి!

రిక్షావాళ్ళ దృష్టిలో ఆమె-పావలా డబ్బులకు పడుకునేది!

ఆ మాట కరెక్టే! అయితే, ఇప్పుడయితే ఆమె పావలాకు, టీనీక్కు కక్కుర్తి పడుతోంది. కాని, ఐదారు నెలల వరకు ఆమె-'క్లాస్ వన్'లాడీల్లో రంభ, ఊర్వశి, మేనకల్లాంటి పేర్లతో వెల్గిన సొగసుగత్తె!

ఆమె పుట్టు పూర్వోత్తరాల సంగతి ఏమోగాని, కొన్నాళ్ళుగా ఆమెగుండెలో ఆరని మంటలా నిలచి ఉన్న ఓసంఘటన మాత్రం తననిప్పటికీ మాడ్చి వేస్తూనే ఉంది....అది ఎప్పటికీ ఆరని మంటే ఆమె జీవితాంతం వరకు.

o o o

భుజంగరావు గారికి వరుసగా మూడు పెళ్ళిళ్ళయ్యాయి. ముగ్గురు భార్యలూ గతించారు. చిత్రమేమంటే ముగ్గురిలో ఒక్కావిడకూ సంతానం లేదు. అది భుజంగరావుగారికి తీరనిచింతై పోయింది. అంతాస్తికి ఒకవారసుడంటూలేకపోవటం చింతగాదూ? ఇక పెళ్ళనేది చేసుకోకూడదని నిర్ణయించుకుని ఓ శుభ ముహూర్తాన తిన్నగా పట్టణంలోని తాయారింటికెళ్ళాడు. తాయారుకు భుజంగరావంటే చెప్పుకోతగ్గ పరిచయమూ, చెప్పరాని ప్రేమాను! భుజంగరావు గారి చింతను విని, దీర్ఘంగా నిట్టూర్చి ఆయనడిగిన సలహాకు తలూపింది. భుజంగరావుగారిని లోపలకు తీసుకెళ్ళి ఒక అమ్మాయిని చూపించింది. ఆ అమ్మాయిని చూసిన

భుజంగరావుకు నోరూరి పోయింది ... వళ్ళు వేడెక్కిపోయింది.

"ఒక నెలే అయింది వచ్చి మీ మీద ప్రేమవల్ల పంపుతున్నాను." అంది తాయారు.

భుజంగరావు రేటడిగాడు. ఐదు వేలంది 'అంత రేటా' అని భుజంగరావడగ లేదు.

కానీ తాయారే-"ఏం చెయ్యను బాబు! నేను కొనటమే మూడు వేలకికొన్నాను. ఈ లోగా పోలీసోళ్ళని, బోకరు నా కొడుకుల్ని మేపటానికే తక్కిన రెండేలూ అయిపోయింది. ఇందులో నాకు మిగిలిచచ్చిందేం లేదు. పెద్దోరు వచ్చారని కాని...."

భుజంగరావు బేరమాడ లేదు. ఐదు వేలిచ్చేసి వెళ్ళిపోయి మర్నాడొచ్చి ఆ అమ్మాయిని తీసుకపోయాడు. ఆ పట్టణంలో మారుమూలన మంచి ఇల్లొకటి చూసి, కొత్తింట్లో సరికొత్త కాపురం పెట్టాడు.

భుజంగరావు కోరిక ప్రకారం, సంవత్సరాని కల్లా మగ బిడ్డను ప్రసవించింది. భుజంగరావు తన వారసుణ్ని చూసుకుని మురిసి పోయాడు.

ఆ రొంపిలోంచిబయటకులాక్కొచ్చి తన నొక మనిషిగా నిలబెట్టినందుకు ఋణం తీర్చుకున్నానని తృప్తిగా గాలి పీల్చుకుందామె.

ఒకనాటి రాత్రి....భుజంగరావు ఇల్లు ఖాళీ చేస్తున్న సంగతి సూటిగా చెప్పేశాడు. అసలు విషయం తెలిసి సత్యవతి బావురుమంది. కాళ్ళా వేళ్ళా పడింది. పని మనిషిగానైనా ఆయనింట్లో బ్రతకనీయమంది...ఆ బిడ్డకు తల్లిగా చెప్పుకోకుండా దాసీగానైనా ఉంటానంది.

భుజంగరావు కరుగుతాడా! కాలసర్పం కాటువేస్తుంది కానీ, జాలి చూపుతుందా ?

ఆ మరునాడే తాయారు పంపిన ఇద్దరు మనుషులొచ్చి బిడ్డ నుండ విడదీసి బలవంతంగా సత్యవతిని లాక్కు

నాయకులు

ఆ రాత్రి
గుండెలదిరే వేళ
గుమి కూడిన
గువ్వ ప్రాణుల మీద
గుడి కూలింది !
మతం నవ్వింది
మానవత్వం చచ్చింది! !
డేగలకన్నా ముందు
దేశాధి నేతలొచ్చారు !
నీళ్ళుతెచ్చిన కన్నీళ్ళకు
వీళ్ళు చేసిందేమిటి?
వచ్చే ఎన్నికల సంతలో
ఓటు ధర తగ్గించేందుకు
ఒకర్నొకరు తిట్టుకున్నారు
వచ్చిన దారినే పొయ్యారు !
ఇదంతా చూసి
ఇంకా తగలబడని శవం
పగలబడి నవ్వింది
అయితేనేం, వాళ్ళు
రాజకీయ నాయకులు
రాక్షసులకు వారసులు! !

టి. ప్రసన్నకుమార్

పురోగమనం

ఉపద్రష్ట సాయి

దశాబ్దాలు దాటినా
శతాబ్దాలు మారినా
నీతరం మారనిది
నీ గతం వేదనది
నీ అబ్బలు మోసిన రాళ్ళు
నీ తాతలు తోడిన నీళ్ళు
నీ చుట్టూ మిగిల్చాయి
ఎన్నటికీకదలని గోరీలు
నీ జీవితమొక శ్మశానమైతే
నువ్వొక జీవచ్ఛవం
ప్రకృతి పెట్టిన భిక్షం సైతం
ప్రభుత్వం నీకు పెట్టదు
ఒకపూట గంజికోసం
అరడుగుల నేలకోసం
అల్లాడే అన్నార్తులు
అంతటా కనబడుతున్నారు!
గడ్డిపోచల మధ్య
మద్దిచెట్లలా శ్రామిక వర్గం మధ్య
కొందరు భూ స్వాములు, జమీందార్లు
అహర్నిశలు అదిమిపెడుతూ ఉంటే
పురోగమనం ఎక్కడ
పురోగమించే దెవరు?
సూర్యుడు తూర్పున ఉదయిస్తాడు
పటమట అస్తమిస్తాడు
సామాన్యుడు సణుగుతునే ఉంటాడు
చరిత్ర పుటలకెక్కుతూ ఉంటుంది.
దశాబ్దాలు దాటి
శతాబ్దంలో చేరుతుంది.

పోయారు. భుజంగరావు బిడ్డతో తన వూరెళ్ళి పోయాడు!

ఆమె శరీరాన్నమ్ముకునే పతితే. కానీ, ఆమె మనిషి కాదూ?

ఆమె స్త్రీ కాదూ?

ఆమెలో కన్నతల్లి ప్రేగు లేదూ?

ఆమెలో- కన్నబిడ్డ కోసం భోరున ఏడ్చే మనసు లేదూ?

సత్యవతి తాయారు ఇంటి కొచ్చాక కొన్నేళ్ళు ఆవిడ వ్యాపారాన్ని అభివృద్ధి చేసింది.

చివరకు వదలని రోగాలు పట్టుకోవటంతో, వంటి సునుపులు, బిగువులు సడలిపోగానే 'ఛీ పొమ్మని' గెంటేసింది తాయారు. తనలో ఉన్న జబ్బులు తప్ప దిక్కూ లేదూ, మొక్కూ లేదు. దానికి తోడు గర్భం.

ఆమెలో ఇంకా ఏ మూలనో కళాకాంతు లుండటంతో ప్రసవించే వరకూ రోజులు మామూలుగానే గడిచిపోయాయి. ప్రసవంతో బాటు ఆరోగ్యం పూర్తిగా పాడై పోయింది. అనాకారితనం, అంటరాని రోగాలు ఆమెను పీడించటంతో ఒక్క రోజు గడవటమే ఆమెకు దారుణమై పోయింది. ఆ పరిస్థితుల్లో ఆమెకా పెద్ద కొడుకుంటే?....ఆమెకు కొండంత అండ కాదూ? ఆ రోగిష్టి బ్రతుకు నుండి, పాపిష్టి బ్రతుకు నుండి 'విముక్తి' అయ్యేది గాదూ?

రోజుకో పూటయినా ఇంత గంజి నీళ్ళు తెచ్చి యిచ్చేవాడు కాదూ?

ఇలాంటి సంకట పరిస్థితుల్లో సత్య

మేమూ మనుష్యులం

మేమూ మనుష్యులం
సాగిస్తున్నాం జీవిత సమరం
ఎంత కాలమో? ఇంకెంత కాలమో?

పశువు మేసే చోటులేదు
పట్టెడన్నం మాకు లేదు
దుక్కి దున్నను పొలంలేదు
దూడ కింతా కసువులేదు
గతకడానికి మెతుకులేదు
బతక డానికి బాధ ఎక్కువ
మేమూ మనుష్యులం
సాగిస్తున్నాం జీవిత సమరం
ఎంతకాలమో? ఇంకెంత కాలమో?

పచ్చినెత్తురు ప్రజ్వలించే జ్వాలగా
బ్రతుకు తెరువుల యోచనల మాలగా
జ్వలిస్తూ ధరిస్తూ ధరిస్తూ జ్వలిస్తూ
ఎముకల మరతుపాకుల్లోంచి
ఎర్రటి బుల్లెట్లను కురిపిస్తూ
శ్రమ జీవన ఆశాజ్యోతిని వెలిగిస్తూ
సాగుతూ ఆగుతూ ఆగుతూ సాగుతూ
పారిపోకా విలువలేకా
కదలలేకా మెదలలేకా
సాగిస్తున్నాం జీవిత సమరం
ఎంత కాలమో? ఇంకెంతకాలమో?

పట్టు విడవకా జట్టు చెదరకా
సాగిస్తున్నాం జీవిత సమరం
ఎంత కాలమో? ఇంకెంత కాలమో?

యస్. జి. డి. చంద్రశేఖర్

వతికో మార్గం దొరికింది. 'వ్యాపారం' చేసుకునే కోటి స్త్రీలు ఆమె బిడ్డను తీసుకుపోయి తోచింది ఇవ్వసాగారు. భుజం మీద బిడ్డ ఉండడంతో సంసార స్త్రీగా కనిపించి మంచి రేటు పలుకు తుంది!

అదీ గాక పోలీసుల బాధ ఉండదు!

దీనితో ఆ బిడ్డ వల్ల ఒక రాత్రికి సుమారు ఐదు రూపాయలు సంపాది స్తోంది!

ఆమెను పోషించే ఆ పసికందు ఆమెకు ప్రాణమూ, రక్ష, ఆధారం.

ఆ రాత్రి ఆ బిడ్డ నెవరూ తీసు కెళ్ళక పోవడంతో తనే బిడ్డ నెత్తుకుని చీకటి మాటున నిల్చుంది! పొద్దుట్నుంచీ తనకూ, బిడ్డకూ కూడ ఆహార మనేది లేదు. అందుకే ఆ సినిమా హాలు దగ్గిర కొచ్చింది. ఎదురు చూస్తోంది.....

* * *

సత్యవతికి బేరం తగిలింది!

రిక్షా ఎక్కింది. రిక్షా వెనుక ఓ స్టూడెంటు కుర్రాడు. అంచేత రేటు బాగానే పలకొచ్చు.

వెళ్ళి వెళ్ళి వూరు చివర ఓ డాబా ముందాగింది రిక్షా. ఆ డాబా దాటితే పొలాలు, రైలు బ్రిడ్జి.

వరండాలో ముగ్గురు కుర్రాళ్ళున్నారు ఎదురు చూస్తూ.

"ఒరేయ్ మర్చేపోయాను. మీరెళ్లి తినటానికే మయినా తెండి. మందు సరి పోతుంది కదూ?" అన్నాడు. రిక్షా కూడా వచ్చిన కుర్రాడు.

"ఎప్పుడూ ఇలాంటి ఎదవ పన్లే చేస్తావు...అసలే ఆకలితో చస్తుంటే"

అంటూ ముగ్గురూ వెళ్ళి రిక్షాలో దూరారు.

"ఇదిగో నీ పేరేంటి?" కుఱ్ఱాడు.

"సత్యవతి"

"బాగానే ఉంది. ఆ పిల్లాణ్ణి ఇక్కడ మంచం మీద పడేసి నువ్వు లోపలికి నడు" అని ఆ కుఱ్ఱాడు లోపల కెళ్ళాడు. చేసేది లేక కుఱ్ఱాణ్ణి బయట మంచం మీద పడుకోబెట్టి లోపల కెళ్ళింది.

తలుపులు మూసుకున్నాయి.

కొంచెం సేపటికి ఫలహారాలతో వచ్చారు ముగ్గురు కుఱ్ఱాళ్ళూను. మంచం మీద బిడ్డను చూసి అందులో ఒకడు గబ, గబా వచ్చి పిల్లవాని కాళ్ళు పట్టుకుని లాగి మెట్ల దగ్గర పడేశాడు— ముష్టివాని పాత్రను గిరాటేసినట్టు.

ఆ బిడ్డ బురదలో పుట్టిన బిడ్డ వళ్ళంతా బురదే. వాసనే, అసహ్యమే. మరి ఆ ఛండాలపు బిడ్డ చక్కని మంచం మీద ఉండడమా!! కంపరమెత్తి పోదూ?

బురదలోంచి పుట్టిన ఏ పాపమూ, ఏ కల్మషమూ లేని ఆ పువ్వు లాంటి ఆ బిడ్డను చూడలేరు. కాని ఆ బురద లాంటి తల్లి కావాలి!

కామానికి కళ్ళుండవు గనుక శవాలతో నయినా సరసాలాడుతారు.

పసిబిడ్డ ఏడుపు..ఆ ఏడుపుకు ఆబాబుల చిరాకులు...

తలుపులు తెరుచుకున్నాయి.

ఆ బిడ్డ తల్లయితే బయటకు రాలేదు కాని, బయటున్న ఆ ముగ్గురు కుఱ్ఱాళ్ళు లోపల కెళ్ళారు.

బిడ్డ ఏడుపు...ఆ చీకటిని, ఆ విశ్వాన్ని చీలుస్తున్న ఏడుపు....

* * *

అందరూ చల్లబడ్డాక సత్యవతి బయట కొచ్చింది.

ఇంతవరకూ తనా బాబులకు శరీరాన్నిస్తే, ఆ ఆకలి రాక్షసులు ఆమెను విందు చేసుకుంటే...

ఆ బిడ్డను పొలాల నుండి వచ్చిన రెండు నక్కలు పీక్కు తింటున్నాయి!!

ఆ నక్కలను చూసి ఆమె గుండాగి పోయింది. కుప్పకూలి పోయింది.

అయినా నక్కలు పారిపోలేదు. అలా విందారగిస్తూనే వున్నాయి.

□□□

నిత్య నూతన ప్రయోగాలవల్లనే సాహిత్యం కూడా సైన్స్‌లాగే అభివృద్ధి చెందుతూంది. పాత ప్రక్రియలనే పట్టుకు కూర్చుంటే సైన్స్ అయినా, సాహిత్యమయినా స్తంభించిపోక తప్పదు.

— శ్రీ శ్రీ

తాత్కాలికమైన కొద్దిపాటి భద్రతకోసం, అత్యవసరమైన స్వేచ్ఛను వదులుకొనేవాళ్ళు స్వేచ్ఛకు కాని, భద్రతకు కాని అరులు కారు.

— బెంజామిన్ ఫ్రాంక్లిన్